ANDHRA PRADESH PANCHAYAT RAJ
DIPLOMA ENGINEERS ASSOCIATION
(Recognised by Govt. of AP vide G.O. Ms. No. 598, Dated: 08.09.1980)

President
Er. SK RIYAZ AHAMED
Cell : 98859 30039

Finance Secretary
Er. A. RAMBABU
Cell : 80080 42999

General Secretary
Er. G. HANUMANTHA RAO
Cell : 94902 34250

# జనరల్ బాడి సమావేశము - మినిట్స్

పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం సర్వసభ్య సమావేశము 13.12.2015వ తేది ఉదయం 10.30 గంటలకు రైల్వే ఇన్స్టిట్యూట్ ఆడిటోరియం, విజయవాడలో జరిగింది.

సభ్యులను, అతిథులను, రాష్ట్ర సంఘం ఆఫీసుబేరర్లను వేదిక పైకి కృష్ణాజిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసు ఆహ్వానించారు. సమావేశానికి సంఘం అధ్యక్షుడు షేక్ రియాజ్ అహమ్మద్ అధ్యక్షత వహించారు. సభ్యులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సంఘం చేసిన ప్రయత్నాలను వివరించారు. సమారు 80 మందికి అడ్హక్ ఎ.ఇ.లుగా ప్రమోషన్లు సాధించుకోవడంలో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

అతిథులుగా విచ్చేసిన ఎన్. చంద్రశేఖరరెడ్డి, జనరల్ సెక్రటరీ; ఎ.పి. ఎన్జీవోల సంఘం, ఎన్నికల అధికారి ఎ. విద్యాసాగర్, అధ్యక్షుడు, పశ్చిమ కృష్ణా, జి. నారాయణ రావు, మాజీ అధ్యక్షుడు, ఎ.పి. కో-ఆపరేటివ్ సంఘం, యం.డి.వి.వి. పున్నంరాజు, సన్ఫ్లవర్ గ్రూపు ఛైర్మన్ 38వ వార్షికోత్సవం దిగ్విజయం కావాలని ప్రసంగించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. అశోకబాబు, అధ్యక్షుడు ఎ.పి.ఎన్జీవోల సంఘం మాట్లాడుతూ ప్రమోషన్ల విషయంలో ఎ.ఇ.లకు జరిగిన అన్యాయాన్ని సరిచేయడానికి కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు.

అనంతరం జి. హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గత 18 నెలల కాలంలో సంఘం కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు. సంఘం నియమావళికి చేసిన సవరణలు ఆమోదించాల్సిందిగా కోరారు.

సంఘం వార్షిక ఆదాయ, వ్యయాలను ఫైనాన్స్ సెక్రటరీ ఎ. రాంబాబు సమావేశంలో సమర్పించగా సభ ఆమోదించింది.

సంఘం కార్యకలాపాలపై కె.సిహెచ్. మొహంతి, ఎ. కృష్ణమూర్తి, జి.ఎస్. గౌస్‌బాషా, ఎస్.ఎల్. సోమయాజులు, సంఘం అడ్వైజర్ పి. సుభాష్‌బాబు ప్రసంగించారు.

ఎ.పి. ఎన్జీవోల సంఘం విజయవాడ నగర అధ్యక్షుడు రవి, పశ్చిమ కృష్ణా కార్యదర్శి ఇక్బాల్, ఐటిఐ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.

మధ్యాహ్న భోజన విరామం తర్వాత సభ తిరిగి ప్రారంభమైంది. క్షేత్రస్థాయిలో ఎ.ఇ.లు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాల బాధ్యులు ప్రసంగించారు.

దివాన్జీనాయుడు, విజయనగరం; కె.వి. సుబ్బారావు, పశ్చిమ గోదావరి; మాధవనాయుడు, చిత్తూరు తదితరులు సి.సి. రోడ్ల నిర్మాణంలో ఎమ్-30 డిజైన్ మిక్స్ పై చర్చించారు.

జనరల్‌బాడీ సమావేశం ఈ క్రింది అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానించింది.

1. సభలో ప్రవేశపెట్టిన ప్రధాన కార్యదర్శి నివేదికను సమావేశం ఆమోదించింది.
2. 30.11.2015 తేదీ వరకు జరిపిన ఆర్థిక లావాదేవీలపై ప్రవేశపెట్టిన ఫైనాన్స్ స్టేట్‌మెంట్‌ను సభ ఆమోదించింది.
3. సంఘం బైలాస్‌కు చేసిన సవరణలతో కూడిన నూతన బైలాస్‌ను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.
4. సి.సి. రోడ్ల నిర్మాణంలో 3 మీ. వెడల్పులోపు, నామినేషన్ పై 5 లక్షలలోపు పనులకు ఎమ్-30 డిజైన్ మిక్స్ నుండి మినహాయించాలి. సి.సి. రోడ్ల పనులు పర్యవేక్షించడానికి ప్రతి ఎ.ఇ.కి ఇద్దరు ఫీల్డు అసిస్టెంట్లను 3% అడ్మినిస్ట్రేటివ్ నిధుల నుండి ఏర్పాటు చేయాలి. వీటిని నెరవేర్చని ఎడల సి.సి. రోడ్ల పనులను నిర్వర్తించరాదని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఎన్నికల అధికారి ఎ. విద్యాసాగర్ ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించి బాధ్యులచేత సభలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు అధికారంలో వుంటుందని ప్రకటించారు.

**నూతన కార్యవర్గం**

ప్రెసిడెంట్ - షేక్ రియాజ్ అహమ్మద్, జనరల్ సెక్రటరీ - జి. హనుమంతరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ - జి. కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ - ఎస్.ఎల్. సోమయాజులు, ఫైనాన్స్ సెక్రటరీ - ఎ. రాంబాబు, వైస్ ప్రెసిడెంట్స్ - యం. సత్యనారాయణ, కె. శ్రీనివాసు, బి. ప్రసాదరావు, జి. కేశవులు, బి. శ్రీనివాసమూర్తి; జాయింట్ సెక్రటరీస్ - ఎ. చంద్రునాయుడు, జి. శ్రీనివాసరావు, కె. రవీంద్ర, జి. సుధాకర్.

మిగిలి వున్న ఒక జాయింట్ సెక్రటరీ పదవిని జరగబోయే ఇ.సి. సమావేశంలో కో-ఆప్ట్ చేయడానికి తగిన పేరును సూచించా ల్సిందిగా గుంటూరు జిల్లా అధ్యక్షుణ్ణి కోరుతూ సమావేశం తీర్మానించింది.

వివిధ జిల్లాల నుండి సుమారు 560 మంది సభ్యులు హాజరయ్యారు.

ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎల్. సోమయాజులు వందన సమర్పణతో 38వ వార్షికోత్సవం మరియు జనరల్ బాడీ సమావేశం దిగ్విజయంగా ముగిసింది.

జనరల్ సెక్రటరీ

13-12-2015, విజయవాడ

ఈ ప్రతులను:

- సంఘం ప్రాథమిక సభ్యులందరికీ పంపడమైనది.
- సంఘం వెబ్‌సైట్‌లో ఉన్నది.